# నయీమ్ సార్‌కు కన్నీటి నివాళులు



వనం నాగయ్య, కేరటం న్యూస్

నయిమ్ సార్ కు కన్నీటి నివాళులు అర్పించారు. ఖమ్మంలోని అమరవీరుల స్థూపం వద్ద అధ్యాపకుడు, కొత్తగూడెం ఖమ్మం , సత్తుపల్లి జిల్లాల మైనార్టీ పాఠశాలలకు రీజనల్ కోఆర్డినేటర్ గా సేవలందించిన నయిమ్ సార్ ను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమ కారులు, మేధావులు రాజకీయ నాయకులు సామాజికవేత్తలు న్యాయవాదులు విద్యార్థులు నివాళులు అర్పించారు. కరీంనగర్ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట గ్రామస్తులైన మహమ్మద్ నయిమ్ గారు తెలంగాణ ఉద్యమకారులు మంచి ఆదర్శవాది, మేధావి, ఉపన్యాసకుడు, నీతి నిజాయితీకి కట్టుబడి ఉన్న మహా మనిషి వామపక్ష భావజాలం కలిగి విలువలకు కట్టుబడిన ఆదర్శవాది నయిమ్ సార్.. పేదలకు సహకారాన్ని సహాయ సహకారాలు అందించే సహృదయులు నయిమ్ సార్. విద్యార్థి దశలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం లో పనిచేస్తూ విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన, పాల్గొన్న నాయకులు నయిమ్ సార్. జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ లెక్చరర్ గా పనిచేస్తూ, సమాజంలో జరుగు తున్న రుగ్మతలకు వ్యతిరేకంగా, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు వ్యతిరేకంగా జరిగే అనేక మిలిటెంట్ పోరాటాల్లో పాల్గొన్నారు అనేకసార్లు అరెస్టై జైలుకు వెళ్లారు. తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్రా ఏర్పాటుకు కృషి చేశారు. నయిమ్ సార్‌ది, శుక్రవారం రాత్రి అనారోగ్య మృతి పట్ల ఖమ్మం నగరం మయూరి సెంటర్ అమర వీరుల స్థూపం వద్ద నయిమ్ సార్ మిత్ర బృందం ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమ కారులు షేక్ అబ్దుల్ రహిమాన్ అధ్యక్షతన నయిమ్ సర్ గారికి నివాళి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది, సామాజిక ఉద్యమ కారిణీ షేక్ నజీమా, మహాత్మ జ్యోతిబాపూలే అధ్యయన కమిటీ వ్యవస్థాపకులు పెళ్లూరి విజయ కుమార్ గారు, సామాజిక వెత్త మరియు లెక్చరర్ ముల్క సురేష్, షాది ఖానా మాజీ చైర్మన్ మజీద్, ఖమ్మం నగర ఫ్లవర్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు మోయిన్ భాయ్, సామాజిక కార్యకర్త మరియు డాక్టర్ ఖిజారుల్లా సామాజిక కార్యకర్త రవీంద్ర నాయక్, సామాజికవేత్త ఎం.తిరుపతి, ఉద్యమ కారుల ఫోరం సభ్యులు మీగడ రామా రావు, ముల్లంగి పద్మ, రామాంజ నేయులు అశోక్ సింగ్, రాజేష్ నాయక్ కే. శ్రీనివాస్ , మైనార్టీ విద్యార్థి సంఘీభావ సభ్యులు షేక్ ఇమ్రాన్, బిలాల్, సులేమాన్, ఫయాజ్, అలీషాన్, అసద్, ముజమ్మిల్ తదితరులు పాల్గొన్నారు.





### నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుడు నయీం సార్... ములక సురేష్

విద్యార్థి దశ నుండే సమాజం లోని అసమానత లను ప్రశ్నించి మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన నిఖార్సైన ఉద్యమకారుడు నయీంసారని తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) రాష్ట్ర కో కన్వీనర్ ములక సురేష్ అన్నారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నయీం సార్ సంస్మరణ సభలో ఘనంగా నివాళు లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యాపక వృత్తి, ఉద్యమం ప్రవృత్తిగా జీవనం కొనసాగిస్తూ సమాజ సేవకు అంకిత భావంతో పనిచేసిన వ్యక్తి, బాల్యం నుండి ప్రశ్నించే తత్వాన్ని జీర్ణించుకొని నిర్బంధాలను ఎదుర్కొంటూ ఉద్యమంలో కేవలం భాగస్వామి గానే కాక నాయకత్వం వహించిన క్రియాశీలక వ్యక్తి నయీం సారని ఖమ్మం లాంటి ప్రాంతంలో స్వీయ అస్తిత్వం కోసం జై తెలంగాణ అంటూ నినదించిన గొంతు, సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పరితపిస్తూ తుదిశ్వాసం వీడిన మహోన్నతుడు అని ఆయనను కొనియాడారు.




### విద్యార్థి దశ నుంచే అసమానతలపై నయీం సార్ సమరశంఖం.. న్యాయవాది నజీమా

విద్యార్థి దశ నుంచే సమాజంలో నెలకొన్న అసమానతలను ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన నిఖార్సైన ఉద్యమకారుడు నయీంసార్ అని న్యాయవాది, సామాజిక ఉద్యమకారిణీ షేక్ నజీమా అన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన నయీంసార్ సేవలు చిరస్మర ణీయమని నజీమా పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద నయీంసార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారిణీ షేక్ నజీమా తదితరుల ఆధ్వర్యంలో నయీం సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో నయీంసార్ చేసిన కృషిని పలువురు ఉద్యమకారులు, నాయకులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు స్మరించుకున్నారు. న్యాయవాది, సామాజిక ఉద్యమకారిణీ షేక్ నజీమా మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటం నయీంసార్ విద్యార్థి దశ నుంచే సమాజంలోని అసమానతలను గుర్తించి వాటిపై ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించుకున్నారని అన్నారు. విద్య కేవలం వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ మార్పుకు కూడా ఉపయోగపడాలని ఆయన భావించేవారని ఆమె తెలిపారు. అణగారిన వర్గాలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నయీంసార్ నిరంతరం స్పందించేవారని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై యువతలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారని నజీమా అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ ఉద్యమం అనేక వర్గాలను ఏకం చేసిన ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుందని ఆమె తెలిపారు. ఆ ఉద్యమంలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, మేధావులు, ప్రజా సంఘాలు కీలకంగా భాగస్వాములయ్యాయని చెప్పారు. ఈ నేపథ్యంలో నయీంసార్ కూడా తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు కృషి చేశారని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలు, వివక్ష, అభివృద్ధిలో అసమానతలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆయన చేసిన కృషి గుర్తుండిపోతుందని న్యాయవాది, సామాజిక ఉద్యమకారిణీ షేక్ నజీమా అన్నారు.